| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **కథామహల్ - (1999)** | 37 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 3. | **నేనూ-చీకటి (నవల)** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 4. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 5. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 6. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 7. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 8. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 11. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 13. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 16. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 18. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 19. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 20. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 21. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 24. | **వెన్నెల కురిసిన రాత్రి** | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **కథ కంచికి....** | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 26. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **అర్ధానుస్వారం** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 32. | **రమణీయం** | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 33. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 34. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **బంధం** | ఆర్నాద్ కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 37. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 38. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 40. | శీలమా అది ఏమి? | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 41. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 42. | శంఖారావం | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 43. | వీరవిక్రమార్కము (అను)బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 44. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 45. | నాకూ విశ్రాంతి కావాలి! | వి. రామలక్ష్మి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 46. | మీరు దొంగ కాదా మాస్టారూ! | కనుమూరి (కోడూరి) పద్మిని | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 47. | ముళ్ళ కుర్చీలు | ఎలక్ట్రాన్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 48. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 49. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 50. | సైన్సు నడచిన బాట (విజ్ఞాన వ్యాసావళి) | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044


...కొత్త సంవత్సరం కార్టూన్లు...
భగవాన్...
మా నాన్న ప్రొఫెసర్ కదా.. ఎంత మందొచ్చి షేక్ హేండిచ్చి గ్రీటింగ్స్ చెప్తారనుకున్నావ్...
న్యూ ఇయర్ కు స్వీటొద్దు వాటర్ పట్రమ్మంటే బాసుకు కేజీ కారప్పూస పట్టికెళ్తే ముకం చివాట్లు పెట్టడూ మరి...
XXX
తెల్లార్లూ నిద్దరోకుండా న్యూఇయర్ ప్రోగ్రాంలు చూసొట్లు పిచ్చి మాలోకం...
రాత్రంతా ఫ్రెండ్స్ కి SMS లు ఇచ్చి గ్రీటింగ్స్ చెప్పడం తో చెయ్యి పట్టేసిందట...
భగవాన్..

సంపుటి : 7
సంచిక : 10
జనవరి : 2008

# రచన

ఇంటింటిపత్రిక

182

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **తెలుగు లోగిట వెలిసింది పౌష్యలక్ష్మి - మా సంక్రాంతి లక్ష్మి** చిత్రకారుడు : **బాలి**



చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net*



సంపాదకీయం..... 5

## కథలు

ఓ ముగ్గురు - వివినమూర్తి 17
వీడ్కోలు - పి.వి.డి.యస్. ప్రకాష్ 34
కథాప్రహేళిక కథ : విద్యుక్తం - కోడూరు శ్రీవేంకటేశ్వరస్వామి 48
టీరింగ్ డోల్‌మా లోకం - గిడుగు రాజేశ్వరరావు 53
అనగనగా ఒక మంచికథ :: కారణం - మల్లాది రామకృష్ణశాస్త్రి 62
కథాపీఠం కథ : వర్షిణి - వారణాసి నాగలక్ష్మి 68
మట్టి - ఛాయామల్లిక్ 91
బాలాంబ - ఎన్. తారక రామారావు 92

## విశేష రచన

కళాప్రపూర్ణ శ్రీ బి.ఎన్.రెడ్డి - డి.వి. సుబ్బారావు 80

## ప్రత్యేక రచన

సంతాపము - యడ్లపాటి వేంకట సుబ్బారావు 67

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ 8
నిర్వహణ : సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం 11
సాహితీ వైద్యం - వసుంధర 40

## సీరియల్ రచనలు

గ్లేషియర్ - డా॥ మంథా భానుమతి 12
మెలికల మరులు - ఎలక్ట్రాన్ 22
రాణీగారి కథలు - సలీం 84
అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు


వచ్చే సంచికలో....

## 1927 నాటి గుడిపాటి వేంకట చలంగారి కథ

ప్రత్యేక రచన : గురజాడ దినచర్యలు - ఒక పరిశీలన : జయంతి పాపారావు

**అనగనగా ఒక మంచికథ : జ్ఞానోదయం : డి.వెంకట్రామయ్య**

**కథాపీఠం కథ :: తీర్పు : గోవిందు నరసింహారావు**




**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్. తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

ప్రపంచంలోనే అతిపెద్ద తపాలా వ్యవస్థల్లో ఒకటి మన దేశ తపాలా వ్యవస్థ. ప్రతిరోజూ కొన్ని కోట్ల ఉత్తరాలు మొ॥ బట్వాడా చేస్తుంది. ఈ క్రమంలో కొన్ని కొన్ని సందర్భాలలో బట్వాడాలో తప్పులు దొర్లడం తప్పు కాదు. అయితే – ఇవి ఒకే సందర్భంలో పునరావృతం కావడం గర్హించదగ్గ విషయమే! ఇటీవల డెహ్రాడూన్ చందాదారు గత నాలుగు నెలలుగా పత్రిక అందటం లేదన్నారు. మళ్ళీ ఆ నాలుగు సంచికలూ పంపడం జరిగింది – అది వేరే విషయం!

మరికొన్ని సందర్భాల్లో అలవికాని జాప్యం – మిర్యాల గూడకి పద్దెనిమిది రోజుల తర్వాత పత్రిక అందిందట. న్యాయంగా మూడో రోజుకి అందాలి మరి! ఇక జెంషెడ్ పూర్‌కి మూడు వారాల తర్వాత అందుతోందట. ఈ అలసత్వం ఎక్కడ ఉందో ఎవరూ నిర్ధారించలేనిది. అందుకే గత కొన్ని సంవత్సరాలుగా 'కొరియర్ సర్వీసు'లు విజృంభించి తపాలా శాఖకు తీరని నష్టాన్ని కలుగజేస్తున్నాయి.

ఎవరైనా చందాదారు పత్రిక అందలేదంటే మరో కాపీ పంపడం ఆనవాయితీ – చందాదారుకు పత్రిక అందించడం మా బాధ్యత కదా! కొన్ని సందర్భాల్లో అలాంటి వారు కొన్నాళ్ళ తర్వాత 'రెండు కాపీలు అందాయి – ఒకటి త్రిప్పిపంపమంటారా' అని అడగడమో, త్రిప్పి పంపడమో చేస్తుంటారు. వారందరికీ ఒకటే విన్నపం – ఆ రెండో పత్రికను మరో తెలుగు కుటుంబానికి అందించి చదివించమని.

ఈ ఇబ్బంది మన దేశంలోనే కాదు – అమెరికాలోనూ ఉంది. 'రచన' అమెరికా చందాదారులకు 8-10 రోజుల్లో అందుతూ ఉంటుంది. 20 రోజుల తర్వాతా అందిన సందర్భాలున్నాయి. ఇదే విషయం మీద అమెరికాలో ప్రచురితమౌతున్న 'తెలుగు నాడి' సంపాదకులు శ్రీజంపాల చౌదరిగారు డిసెంబర్ 2007 సంచిక సంపాదకీయంలో స్పందిస్తూ ఇలా రాశారు:

> మా పత్రికను చిరకాలంగా బాధిస్తున్న తపాలా సమస్య గురించి ఇంతకు ముందు చాలాసార్లు ప్రస్తావించాము. ఈమధ్య కొన్ని నెలలపాటు పత్రిక సకాలానికే అందుతున్నట్లుండటంతో ఈ సమస్య తగ్గిపోయిందని తేలిగ్గా ఊపిరి పీల్చుకొంటుండగా అక్టోబరు సంచిక బట్వాడాలో పోస్టల్ సర్వీసువారు చేసిన ఆలస్యం మళ్ళీ మమ్మల్నీ, పాఠకుల్నీ చాలా ఇబ్బంది పెట్టింది. అక్టోబరు పత్రికను ఎప్పటిలాగే సకాలానికే సెప్టెంబరు నెలాఖరులో పోస్టాఫీసులో అందించినా, చాలామంది చందాదారులకు అక్టోబరు నెలాఖరుకు, కొందరికైతే నవంబరు మొదటివారంలోనూ అందాయి. చిత్రంగా అదే పోస్టాఫీసులో అక్టోబరు నెల ఆఖరువారంలో అందించిన నవంబరు పత్రికలు చాలామంది పాఠకులకు వారంరోజుల్లో చేరాయి. కొంతమందికైతే అక్టోబరు సంచిక కన్నా ముందే చేరాయి. ఇది ఎలా సాధ్యం అన్న ప్రశ్నకు సమాధానం చెప్పే నాధుడు మాత్రం పోస్టల్ సర్వీసులో దొరకటం లేదు. పత్రిక కోసం ఓపికగా నిరీక్షించిన చందాదారులకు మా కృతజ్ఞతలు. పత్రికను సకాలంలో పంపించటానికి మేము కృషి చేస్తూనే ఉన్నాము. ఏ కారణాల చేతనైనా పత్రిక మీకు చేరటం ఆలస్యమైతే నెలాఖరు వరకు వేచి చూడండి. అప్పటికీ అందకపోతే మాకు తెలియపరిస్తే, వేరొక కాపీ పంపే ఏర్పాటు చేస్తాము.

అదీ సంగతి! తపాలా బట్వాడాలో మనకు అమెరికా ఏ మాత్రం తీసిపోదన్నమాట!

గత కొన్ని సంవత్సరాలుగా 'రచన' సంచికలు ప్రతీనెలా 1 లేదా 2 తేదీలలో 'బల్క్ మెయిలింగ్ సెంటర్'లో పోస్టు చేయబడుతున్నాయి. ఈ విషయంలో ఇంతకన్న వివరించడం సాధ్యం కాదనుకుంటున్నాము.

*సంక్రాంతి శుభాకాంక్షలతో.....*

శాయి

**182**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



కనులకింపైన ముఖచిత్రాలతో ప్రతినెలా చూడముచ్చటైన బొమ్మలతో వెలువడే 'రచన' అందరి హృదయాలను దోచుకోవడంలో ఆశ్చర్యమేముంది? నవంబరు నెలలో ప్రత్యేక రచన 'నేను కథలెలా వ్రాస్తాను' మార్గదర్శకత్వం వహించే తీరుగా వుంది. ఈ దశాబ్ది 60వ దశకంలో ఆరుద్ర కథలెలా వ్రాయాలి అని – ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక ద్వారా వెలువడిన చిరుపొత్తం – వీలయితే పున: ప్రచురించండి. 'కథల రారాజు'గా 'రచన' పాఠక హృదయాలలో సముచిత స్థానాన్నా క్రమించడం గౌరవప్రదమైన విషయం.

అనువాద కథల పోటీని నిర్వహించగగలిగిన సౌహార్దం 'రచన'కే చెల్లు. ఎంతోమంది కథారచయి(త్రు)తలకు ప్రోత్సహించగలిగిన అవకాశాల్ని మీరు సద్వినియోగం చేసుకుంటున్నందుకు కృతజ్ఞతలు.

– రావెల పురుషోత్తమరావు *(గుంటూరు)*

*(ఆ చిరుపొత్తం పేరు 'కాబోయే కథకులకు పనికొచ్చే చిట్కాలు: 'రచన'లో ఇప్పటికి రెండుసార్లు పునఃప్రచురించడం జరిగింది. – సం॥)*

'యశోద' – ఈ కథలో పుట్టిన పిల్లల మార్పు ఆసుపత్రులలో అప్పుడప్పుడూ జరుగుతున్నట్లు వార్తాపత్రికలలో చదువుతున్నాము. నిశాంత్ వంశాంకురం కోసం మగబిడ్డను నర్సు ద్వారా పొందాడు. కాని ఆ విషయం భార్య రాగిణికి మొదటి రోజునే చెప్పడం బాగా లేదు. ఆ తరువాత నిశాంత్ తన భార్య రాగిణి పింటూని చేరదీయక పోవడం, తన కన్నకూతుర్ని తిరిగి తీసుకురమ్మంటుంది. ఆ ప్రయత్నం చేసినట్లుగా ఎక్కడా ప్రస్తావించలేదు. నర్సు ఒకవేళ తన తండ్రి ఆపరేషను నిమిత్తం ఊరు వెళ్ళినా ఏడు సంవత్సరాల వరకు తిరిగి ఆసుపత్రికి రానట్లుగా కథలో అనిపిస్తుంది. ఇది సరికాదు. నిశాంత్ తల్లి చనిపోయేవరకు నర్సు ఆచూకీ కోసం ప్రయత్నించకపోవడం సరికాదు. పింటూకి జ్వరం వచ్చి, తగ్గిన తరువాత నర్సు ఆచూకీ తెలుసుకొని పింటూని వాళ్ళ తల్లితండ్రులకి ఇచ్చి, తమ సొంతకూతురుని తీసుకుని రావడానికి దశరథి దంపతుల దగ్గరకి భార్య రాగిణితో వెళ్ళినప్పుడు దశరథి భార్య రాగిణిని "ఏడేళ్ళుగా ఈ పిల్లవాడికి తల్లి కాలేకపోయావన్నమాట!" అన్న వాక్యం కథకు ప్రశంసావాక్యం. అలాగే "ఏడేళ్ళుగా నా స్వంత కూతురిగా పెంచుతున్న పిల్లను నీకెలాగ తిరిగిస్తాననుకున్నావ్?" అన్న దశరథి భార్య వాక్యం మరియు ఆఖరి పేరా "ఈ పిల్లకి తల్లి కాగలవా? ఎప్పటికీ కాలేవు. నేనూ నా పిల్లని నీలాంటి కఠినాత్మురాలి పెంపకంలోనికి ఇవ్వనుగాక ఇవ్వను. ఫో ఏం చేసుకుంటావో చేసుకో! ఫో!" అంటూ పిల్లని గుండెలకి హత్తుకుని ముద్దులతో ముంచెత్తటం చాలా బాగుంది.

నర్సు ఆచూకీ తెలుసుకోవడం ఆలస్యం కావడం బాగా లేదు. కథలో నిశాంత్‌కి గాని, నర్సుకి గాని వేరే చోటుకి బదిలీ అయినట్లు చెప్పి తిరిగి అదే వూరికి కొన్ని సంవత్సరాల తరువాత బదిలీపై వచ్చినట్లు చెప్పి వుంటే బాగుండేదని అనుకొంటున్నాను.

– కె.వి. ప్రసాద్ *(బళ్ళారి)*

డిసెంబరు నెల 'రచన'లో తెలుగులో మొట్టమొదటి కథ మీద మీరు రాసిన 'కథకు నిర్వచనం' – కథనం, నిడివి వంటివి కొన్ని, కొలమానాలు కథలో అన్నీగాని కొన్నిగానీ ఉండచ్చు. సమయానుకూలంగా కొలమానాలు మారుతుంటాయి.

ఒక్కొక్కప్పుడు ఒక సినిమా రజతోత్సవమంటే ఆ సినిమా 25 వారాలు ఆడినట్లు ఇప్పుడు 50 రోజులు, 100 రోజులు ఆడేది అమలులో ఉన్నాయి.

అదేవిధంగా క్రికెట్‌లో అలనాడు సెంచరీ, సెంచరీ బిఫోర్ లంచ్. చేసిన వాడు గొప్ప ఆటగాడు. నేడు అర్థ సెంచరీ చేసిన వాడు గూడా హీరోనే.

ఈ విధంగానే కథల పూర్వాపరాలను గూడా విభజించి అన్ని వాదనలను, వాటిని నిర్వచించిన వాదకులను వారిని సంతోష పెట్టవచ్చు. గత సంచికలో శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి 'స్త్రీ విద్య' అలనాటి లాక్షణికుల ప్రకారం కథ అనవచ్చు. అది కాకుండా, దశాబ్దానికి లాక్షణికులు, లక్షణాలు కథకు మారుతున్నాయి.

కాలమానం ప్రకారం మీరు ఇచ్చిన పట్టిక బాగుంది. ఇహ కథల స్వభావం, చదువరి యొక్క కథల పఠనం, వాటి సంఖ్య మీద ఆధారపడి, వాటి వైవిధ్యం మీద కూడా ఆధారపడుతుంది. ఒక ఆంగ్ల లాక్షణికుని ప్రకారం Three charactor and a situation is the foundation for a story.

1902 ధనత్రయోదశి కాలమానం ప్రకారం తొలి తెలుగు కథ ఈ విధంగా కాకుండా ఒకొక్క దశాబ్దం, ఒకొక్క ఇజం, ఒక్కొక్క లాక్షణికంతో కథలను విభజించి 100 కథలు తెలుగు కథలుగా ప్రచురిస్తే బాగుంటుంది. ఇది నా అభిప్రాయం. ఈ ప్రక్రియ ఒక వీడని పీటముడి. అందరినీ సంతోషపెట్టడం కష్టం. ఏది ఏమైనా మీరుదహరించిన కథల పట్టిక నుంచి నెలకొక కథ ప్రచురిస్తే బాగుంటుందని నా సూచన.

రీడర్స్ డైజెస్ట్‌లో 'పాయింట్స్ టు పాండర్' శీర్షికలో పాఠకుల ఉత్తరాలు ఎడిట్ చేసి ప్రచురించేవారు.

మీరు కథారచయితగా 'రచన' మాసపత్రికను చక్కగా గత 16

సంవత్సరాల నుంచి నిర్విరామంగా ప్రచురిస్తున్నారు.

ఎక్కడెక్కడో, కథలను (చాలా పాతవి) సేకరించి 'రచన'లో పాఠకులకు పరిచయం చేస్తున్నారు. 'వాహినీ' బుక్ ట్రస్టు పేరుతో ఎన్నో పుస్తకాలను ప్రచురించుతున్నారు.

ఎందరో రచయితలను చేరదీసి 'రచన'ను నిర్వహిస్తున్నారు.

అమెరికాలోని తెలుగువారి సంస్థల తరఫున కథల పోటీలు నిర్వహిస్తున్నారు.

మిమ్మల్ని అభినందించడానికి మాటలు రావడం లేదు. రాతలు కూడా మనసులోని భావపరంపర వేగాన్ని అందుకోవడం లేదు.

అన్నింటికంటే 'సాహితీవైద్యం' నిర్వహించడం నాకు తెలుసున్నంత వరకు ఇతర పత్రిక, ఏ ఇతర భాషలోని పత్రిక నిర్వహించడం లేదు. ఇది ప్రశంసనీయం. నా బోటి ఔత్సాహిక రచయితలకు ఒక గొప్ప అవకాశం. దాన్ని నిర్వహిస్తున్న 'వసుంధర' గారికి నా అభినందనలు.

ఒక్కొక్క సంచికలో ఒక్కొక్క ప్రత్యేకమైన 'రచన'నందిస్తున్నారు.

మరొక్కసారి ఒకే మాట – అభినందనలు!

– పెద్దాడ వెంకటేశ్వర్లు (సికానగర్)

ప్రాంతమేదైనా నీళ్ళు నీళ్ళే అని నిరూపించింది 'నీళ్ళు @ 2015' కథ. మన కుళాయి కొట్లాటలు జగమెరిగినవే. హిందీ కథను అద్భుతంగా అనువదించి శాంతసుందరి మంచినీళ్ళ ప్రాయం చేశారు. ప్రథమ బహుమతి గ్రహీతకు అభినందనలు.

'యశోద'ను కూడా సుగుణ చక్కగా చూపించారు. కథ ముగింపు వూహీతీతం. 'అదేరా కన్నప్రేమ అంటే' అని ప్రేమకు నిర్వచనం కడతారు. యశోదను చదివిన తర్వాత ప్రేమను నిర్వచించలేమేమో అనిపించింది. రెండవ బహుమతి పొందిన రచయిత్రికి రచనాభి నందనలు.

– పి. రవిబాబు (రేపల్లె)

రేపల్లె నుంచి ఒక పాఠకుడు పోస్టులో పుస్తకం నలిగిపోయి వస్తుందేమో అని సందేహం వెలిబుచ్చారు. అలాంటి సందేహం అక్కరలేదు. కొత్త పెళ్ళికూతురు మాదిరి వస్తుంది.

'ఉన్నోళ్ళు' కథ చివర వేసిన ప్రశ్న సమంజసంగా లేదు. పరిస్థితులలో సామ్యం లేదు. ఇతర దేశాలలో ఉండి తల్లితండ్రుల మరణానికి రాలేని కేసులు ఎన్నో ఉన్నాయి. ఎన్ని అడ్డంకులు ఉన్నా రావలసినదే అనే సెంటిమెంటుకు ఉద్వాసన చెప్పే రోజులు వచ్చినయి. ఇవన్ని జరుగుతయి అని తెలిసే కదా పరాయి దేశాలకి సంపాదనకు వెళ్ళింది? ఇక రెండవది ఉన్న ఊరు. ఉత్తుత్తి చావు కాకులు కలిసినట్టు చూసిన వారు చచ్చినట్టు నటిస్తే చూడటానికి రావడం ఒక మూఢ నమ్మకాన్ని బలపరచటమే కదా? ఇలాంటి బలపరచిన వాళ్ళు వస్తే ఉన్నోళ్ళు అవుతారా?

ప్రత్యేక రచన 'లోహశాస్త్ర వింత దేశము' వ్యాసము విజ్ఞాన దాయకంగా ఉంది. పిల్లలకి ఇలాంటి విషయాలు చెప్పక 'మనం వెధవాయిలం' అని చెప్తున్నారు.

'రాణిగారి కథలు' చదివి మరో ప్రపంచంలో ఉన్నామా? లేక ఇదొక ఉటపియానా అనిపించింది.

రాణి, సైఫ్ భార్యభర్తలు. సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారో తెలియదు. ఎవరి ధర్మాలు వారు పాటించటానికి ఒప్పుకున్నారు. ఎంత అందమైన డ్రీమ్ సీక్వెన్స్, రాణి, సైఫ్ బదులు రాజు, జరినా అని చూపించినందుకు సినిమా తెరలు చిరిగి పోయినయి. ఇఫ్తార్ విందులు ఉన్నయి. కాని వినాయక చవితి విందులు లేవు. ఇంకా వివరంగా రాయకుండా వివరిస్తాను. కడుపులో లేంది కౌగలించుకుంటే రాదు. కథలు, కాకరకాయలు రాస్తే రాదు.

ఈ నెల సాహితీవైద్యం – ముందుమాట చాలా బాగుంది. మాయాబజార్ సినిమా విషయం ప్రస్తావిస్తూ ఇలాంటివి రావాలని కోరారు. సినిమాల వల్ల మార్పు రావడం అసంభవం. మా చిన్నతనంలో మద్యపాన నిషేధంపై శ్రమ దోపిడిపై అనేక ఫిల్ములు వచ్చినయి. ఇవన్ని తగ్గే బదులు ఎక్కువ అయినవి. ఓటు వేసేవరకు ప్రజలు దేవతలు. మన ప్రజాప్రతినిధులు ఎ.సి. కార్లలో పోతూ ఏనాడైన ఫుట్‌పాత్‌పై పడి ఉన్న 'దేవుడ్ని' పలుకరించారా? సినిమాల వల్ల శ్మశాన వైరాగ్యం వస్తుంది. 57వ పేజీలో కార్టూన్‌లో చెప్పినట్లు కొత్తగా ఏమీ చేయనక్కరలేదు. ఎందుకంటే ఇప్పుడు అన్ని ప్రజాప్రతినిధులలో 90 శాతం మూగ, చెవుడే. ఏనాడూ వీరు అసెంబ్లీలో నోరు విప్పలేదు. తమ నియోజకవర్గ సాదక బాధకాల గురించి మాట్లాడలేదు. అసెంబ్లీలో ఏం జరుగుతుందో వినలేదు. ఎలవెన్సులు మాత్రం పుష్కలంగా తీసుకుంటున్నారు.

ప్రతి నెల 'రచన'ని తీర్చిదిద్దుతున్నందుకు అభినందనలు. మాసపత్రికలలో 'రచన' ఉత్తమమైనదని నా అభిప్రాయం.

– కె. రామారావు (హైదరాబాద్)



# ఆ ముగ్గురు ◆ విహారి

స్థల కాలాలలో ఒకే బిందువు ఒక సన్నివేశం.

అలాంటి ఓ సన్నివేశంలో కలిసిన ముగ్గురిలో... ఒకరు స్త్రీ.

❖ ❖ ❖

ఆమె ఒక ఫ్యాక్టరీ క్వార్టరులోని గది కిటికీ నుంచి బయటకు చూస్తోంది. ఆ కిటికీ ఊసల వెనకనున్న ఆమె పాతిక సంవత్సరాల కళ్ళు బయటనున్న క్వార్టరు గేటును, అది దాటగానే కనిపించే సిమెంటు రోడ్డును, ఆ రోడ్డునే ఆనుకుని ఏర్పాటు చేసిన పార్కును, ఆ పార్కులో పిల్లల ఆటల కోసం ఏర్పరిచిన జారుడు బల్లలూ, ఊగుడు బల్లలను; వాటి మీద ఆడుకునే పిల్లలను; ఆ పిల్లలకు కాపలాగా వచ్చే తాతయ్యలనూ, అమ్మమ్మలనూ చూస్తుంటాయి. ఆ చూపుల్లో ఎప్పుడూ ఉండే తడి, వెతుకులాటల్లో తనను కన్నతల్లి ఉంటుంది.

ఆమె తల్లిది–

పసుపు మెత్తిన మొహమే – భర్త మొత్తిన దేహమే –

తరతరాలుగా భర్త ప్రాణాలతో ముడిపెట్టిన ఆ పసుపూ; అప్రయత్నయోగంగా అయాచితంగా లభించిన అధికారాలతో ఆ భర్తా వంచి ఉంచిన హృదయమే –

'నువ్వెందుకు పుట్టావమ్మా' అంటే –

'మగాడికి వండిపెట్టేందుకే గదా – ఆయనకి పిల్లలని కనిపెట్టేందుకే గదా – అలా కనిపెట్టిన పిల్లలను కనిపెట్టుకుని ఉండి పెంచేందుకే గదా –

అలా పెంచుతూ ఆడబిడ్డల తలలను మొగుళ్ళ పాదాల ముందు ఉంచేందుకే గదా–'

అలా పెంచుతూ మగబిడ్డల పాదాలను పెళ్ళాల తలల మీద దించేందుకే గదా –

అదీ ఆమె నేర్చిన జవాబు. ఆమె తల్లి నేర్పిన జవాబు. ఆమె తల్లికి ఆమె తల్లి నేర్పిన జవాబు.

అలా ఆమెకి లభించిన జవాబుతో... ఆమె ప్రశ్నల కన్నింటికీ జవాబు యిచ్చుకుంటూ...

ఆమె తన బిడ్డని తన భర్త తెచ్చిన మగవాని చేతికి అందించింది.

అలా అందించుతూ.... తన బిడ్డను అందలమెక్కించాననుకుంటూ... తను అందలమెక్కింది.

అలా తల్లిదండ్రుల చేతినుండి తన చేతికి బదిలీ అయిన ఆమెను ప్రశ్నించాడు మొగుడు.

'ఈ చేతిని ఇంతకు ముందు ఎందరికి అందించేవే?'

'ఇలా ఇంతకు ముందు ఎందరి ముందు తల దించావు – నిన్ను నీవు పంచావు – పంచుతూ ఈ దేహాన్ని యింత కసిగా పెంచావు – ?'

ఆ ప్రశ్నలు చేసిన గాయాలను ఆమె తల్లి ముందు చూపించుకుంటే – కన్నీళ్ళతో వాటికి లేపనం పూస్తూ –

'మగాడంటే అంతేనమ్మా' అందిగాని నోరు విప్పమనలేదు.

'పద్దవాళ్ళు చెడ్డవాళ్ళు కాదమ్మా' అంది గాని 'అనే వాళ్ళే చెడ్డవాళ్ళమ్మా' అనలేదు.

'మెట్టినింట ప్రాప్తం లేని సుఖమూ, గౌరవమూ పుట్టినింట ప్రాప్తిస్తాయటే తల్లీ' అన్నదిగాని 'పుట్టినిల్లు నిన్నెప్పుడూ కనిపెట్టుకునే యిల్లమ్మా – నీకు కష్టమొస్తే కడుపున పెట్టుకునే తల్లమ్మా –' అనలేదు.

అలా గాయమయినపుడల్లా ఆమె తల్లిని కిటికీ ఊసల వెనక నుంచి వెతుక్కుంటూనే ఉంటుంది. ఆమె కంటి చినుకు రాలినపుడల్లా అమ్మ గుర్తు మొలకెత్తుతూనే ఉంటుంది.

అలా వెతుక్కోటానికి కూడా ఆ రోజు ఆమె నోచుకోలేదు.

ఆ రోజు కూడా భర్త ఆమె కంట తడిని పుట్టించాడు.

కాఫీ సేవిస్తూ – సుప్రభాతం ఆరంభించాడు –

'జడ్డి మొహమా – ఆ పార్కులో బెంచీ మీద కూర్చుని యిటే చూస్తున్న వాడెవడే – ?' అన్నాడు జోకన్నట్టు.

స్నానానికి వెళ్తూ –

'వాడికి ఏ సైగల సందేశం పంపుకుంటావో – నే వచ్చేలోపున పంపుకో – నా మొగుడు ఆఫీసుకు తగలబడే వరకూ కాస్తంత కనుమరుగవరా – అని వేడుకో – ' అన్నాడు అదీ జోకేనన్న గొంతుతో –

బట్టలు వేసుకొని, వండింది మెక్కి, ఇచ్చిన తిండి పెట్టెని బ్రీఫ్‌కేస్‌లో కుక్కి – మరో మెట్టు ఎక్కాడు.

'అయితే నేనాఫీసుకి వెళ్ళేవరకయినా ఆపలేకపోయావా –ఆగలేకపోయావా – ?' అన్నాడు ప్రశ్నను సంధిస్తూ.

తను విడిచిన బాణానికి ఆమె విలవిలలాడకపోయేసరికి – 'ఏమే ముండా? ఏంటా నీలుగుడు – జవాబు చెప్పవు – ' అన్నాడు. తన ప్రశ్న బోధపడేటట్టు వివరించాడు. జవాబివ్వని అహంకారాన్ని సంహరించేందుకు బెల్టు విప్పాడు –

'ఆయన ఎవరో నాకు తెలియదండీ –' నోట ముత్యాలు రాలాయి.

వాటిని ఏరుకోవడం మానేసి – ' అడ్డడ్డా – ఆయనంటే – పెళ్ళామా – ఎన్నో

(మిగతా భాగం పత్రికలో చదవండి)




"ఎంతటి వాళ్ళ పొగరునైనా, ఎంతటి పొగరునైనా రోగం లొంగ దీస్తుంది" అన్నాడు కిషన్ సాలోచనగా, చదువుతోన్న పుస్తకాన్ని పక్కన ఉంచుతూ.

"రెండింటికీ తేడా ఏమిటో?" తడి పొడిగా ఉన్న చొక్కా మీద యిస్త్రీ పెట్టిని పాముతూ అన్నాడు రామ్.

"ఒకటి మనిషికీ, మరొకటి పొగరుకీ విశేషణంగా వర్తిస్తుంది. నువ్వు యిస్త్రీ చేసుకుంటున్న చొక్కా అయిదు వందల రూపాయలు ఖరీదు చేసే చొక్కా. దాని కున్న తడిని పోగొట్టి బట్టని నునుపుగా చేస్తుంది యిస్త్రీ పెట్టె. అలాగే బట్ట విలువతో సంబంధం లేకుండా ఎంతటి తడినైనా ఒకటికి రెండుసార్లు పామితే పోగొట్టకలదు" కిషన్ వివరణ యిచ్చాడు.

"సామ్యం బాగానే ఉన్నా భావం అయోమయంగా ఉంది. తడిని పొగరు అనుకుంటే యిస్త్రీ పెట్టె రోగం కాదు, వైద్యం! పొగరే ఒక రోగమనుకుంటే మరో రోగమన్నది ఆ పొగరుకి వైద్యమవుతుంది కాని రోగం కాదు!" రామ్ తర్కంలాగాడు కిషన్ వైపు తిరుగుతూ.

"పొగరనేది మనిషి వ్యక్తిత్వానికి సంబంధించినది. అది అతని, లేదా ఆమె ప్రవర్తనలో కనిపిస్తుంది. రోగం దేహానికి సంబంధించినది. అది దేహపరమైన అనేక బాధల్ని సృష్టిస్తుంది. మనిషిలోని పొగరు రోగంతో అణుగుతుంది. అర్థమైందా?" కిషన్ ప్రశ్నించాడు.

"అర్థంకాకపోవడానికి ఇదేమీ అరవ గోల కాదు, అచ్చ తెలుగు గోలే! పొగరు రోగంతో ఛస్తుందనుకో. మరి ఆ రోగం సంగతి? అది రోగంగానే ఉండిపోతుంది కదా?"

"ఆ రోగానికి వైద్యం చేయించుకోవాలి తప్పదు!"

"అప్పుడు మళ్ళీ పొగరు తలెత్తదా మరి?" రామ్ అనుమానం వ్యక్తం చేశాడు.

మాటల్లో పడి యిస్త్రీ చొక్కా సంగతి యిద్దరూ మరిచిపోయారు.

"ఆ ప్రశ్నే లేదు. ఒకసారి మొదలైన వైద్యం అలా కొనసాగుతూనే ఉంటుంది. ఓ రోగం కుదిరినా, ఆ రోగానికి వాడిన మందుల పార్శ్వ దుష్ప్రభావాల వల్ల మరో కొత్త రోగం వస్తుంది. అప్పుడు మరో వైద్యనిపుణుడి వద్దకు పరుగెత్తవలసి వస్తుంది. చరిత్ర పునరావృతమౌతుంది. నడుం విరిగి పూర్తిగా పొగరు ఆవిరై పోతుంది!" అన్నాడు కిషన్.

ఉన్నట్టుండి బట్ట కాలిన వాసన వేసింది.

"ఆవిరే కాదు – మాడి బొగ్గూ, కాలి మసీ అయిపోతుంది! ఏ క్షణంలో సంభాషణ మొదలు పెట్టావో కాని నిక్షేపం లాంటి అయిదు వందల చొక్కా కాలి చచ్చింది! నా చొక్కాకి నీ ఉసురే తగిలింది!" అన్నాడు రామ్ కంగారుగా యిస్త్రీ పెట్టెని నిలబెట్టి, కాలిన చొక్కాని పైకి రెండు చేతుల్తోనూ తీస్తూ, చూస్తూ.

"యింటి బయట చెట్టు కింద యిస్త్రీ చేసే వీర్రాజు ఊసురు తగిలింది! వెధవ

శ్రీ దూర్వాసుల దక్షిణామూర్తి, శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ (ఉరఫ్) రాయుడమ్మ స్మారక పురస్కారం (రు.10,000/-) పొందిన నవల



రెండు రూపాయల కోసం కక్కుర్తి పడితే యిలానే ఉంటుంది!" అన్నాడు కిషన్.

"దీనికంతటికీ కారణం నువ్వే!" అన్నాడు రామ్ అక్కసుగా, కాలిన కంత లోకి చూస్తూ. గతం కళ్ళకు కనిపించింది.

విశ్వవిద్యాలయం చదువు పూర్తయిన వెంటనే రామ్ ఉద్యోగప్రయత్నాలు చెయ్యలేదు. అలాగని రోడ్ల మీద పడి జుట్టు పీక్కోనూలేదు. చదువుకుంటున్నప్పుడు అర్థంకాక ముక్కున బట్టీ పట్టిన విషయాల్ని తీరుబడిగా చదివి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాడు. 'పట్టా చేతికొచ్చిన తర్వాత బాసింపీట వేసుకుని ఈ చదువులేమిటి? ఆ చేసే ప్రయత్నం ఉద్యోగం కోసం చేస్తే ఈపాటికి పది ఉద్యోగాలు దొరికేవి!' అని రామ్ తండ్రి దశరథరామయ్య విసుక్కొన్నాడు.

"యింటా, బయటా చదివిన చదువులు వాడికి వంటబట్టలేదు. యింటి పట్టున కాస్త విశ్రాంతిగా ఉంటూ అసలైన జ్ఞాన సముపార్జనకి సాధన చేస్తున్నాడు. వెంటనే ఉద్యోగం వస్తే ఊరొదిలి వెళ్ళిపోవల్సి వస్తుంది. ఏదో, ఉన్నంతకాలం వాణ్ణి వేధించుకు తినకండి. వాడింట్లో కూర్చుంటే ఓ రెండు మెతుకులు పెట్టలేని స్థితి కాదు కదా మనది?" అంది రామ్ తల్లి కౌసల్య.

"వాడు చేస్తున్న ప్రయత్నం మేడ కట్టిన తర్వాత పునాది తియ్యడం లాంటిది!"

"పునాదులు కాకపోతే పక్కలనుంచి అదనపు ఆధారం, అంటే బోటు పెడ్తున్నాడనుకోకూడదూ?"




"అదనపు బోటులు జ్ఞానంతో రావు. పెద్ద సిఫారసులతో వస్తాయి. వీడిలా కాల యాపన చేస్తే వయసు మీరుతుంది. వయసు మీరితే ఉద్యోగాలు దొరకవు. నిరుద్యోగికి పిల్లనెవరూ యివ్వరు. కట్నం కాటాలో ఒక్క వంద రూపాయల నోటుకే మనవాడు తేలిపోతాడు!" అన్నాడు దశ రథరామయ్య తన మనోగతాన్ని బయట పెడ్తూ.

"మరీ అంత తీసి పారేయకండి, తులసి దళంతో తేలిపోయిన కృష్ణుడు తక్కువ వాడనా?"

"మనవాడు కృష్ణుడు కాదు రాముడు. బయటకు పంపి బెంగపడే దశరథుణ్ణి కాను నేను, కలియుగంలోని దశరథ రామయ్యని! యింట్లో కూర్చుని పుస్తకాలు చదివితే వాడికి జ్ఞానంరాదు. లోకంలోకి వెళ్ళి, జనారణ్యాల మధ్య జీవిస్తే అసలైన జ్ఞాన మొస్తుంది."

రామ్‌కి పౌరుషం వచ్చింది. ఏకంగా ఒకేసారి అరడజను ఉద్యోగాలకి దరఖాస్తులు పెట్టుకున్నాడు. అంతర్వీక్ష ణాలలో డొల్ల ప్రశ్నలడిగిన వారి బుర్రల్ని రాముడు శివధనస్సు విరిచినట్టుగా విరిచి పారేశాడు. వాళ్ళ అహం దెబ్బతిని 'యింత తెలివైనవాడు మనకొద్దూ!' అనుకున్నారు. అయితే ఓ సంస్థ యజమాని మారుతీరావు ముచ్చటపడి ఉద్యోగమిస్తానన్నాడు. కాని ఓ షరతు పెట్టాడు.

"ఈ మహానగరంలో యిళ్ళు దొరక డం కష్టం. యిల్లులేని వాడు సమర్థవం తంగా పని చెయ్యలేడు. అందుచేత యిల్లు అద్దెకు దొరికినట్టు రుజువు చూపించు, ఉద్యోగం నీదే! అంతవరకూ ఈ ఖాళీ నీ కోసమే ఉంచుతా కాని, ఈ లోపుగా యిల్లున్న ఏ తలమాసిన వాడో వస్తే కనక, ఛస్తే ఉద్యోగం యివ్వనని వాగ్దానం చేస్తున్నాను, యిల్లు కుదుర్చుకొనిరా!"

ఆ కాలంలో రాముడు ఎంత సునా యాసంగా విల్లు విరిచి సీతను యిల్లా లుగా పొందాడో విన్నాడు, చదివాడు కానీ, ఈ కాలంలో ఈ రాముడికి యిల్లు దొరకడం గగనమే అయిపోయింది. యిల్లాలుంటే కాని యిల్లు దొరకని యిరకాటంలో పడిపోయాడు. సరిగా ఆ సమయంలోనే, ఓ క్షౌరశాలలో వంతు కోసం తన పక్క కుర్చీలో కూర్చున్న క్రిష్ణారావు ఉరఫ్ కిషన్ తారసపడ్డాడు. మాటా మాటా కలిసింది. అతనూ యింటి వేటలోనే ఉన్నాడు. తనలాగే ఓ స్నేహితుని యింట్లో అతి మొహమాటంతో ఉంటు న్నాడు.

క్షవరశాల యజమాని వీళ్ళ మాటల వైపు ఓ చెవి పడేసి, కుర్చీలో కూర్చున్న ఓ వ్యక్తి గెడ్డం గీస్తున్నాడు. అది గమ నించిన ఆ వ్యక్తి "పోతురాజూ! వాళ్ళ మాటలు వింటున్న పరధ్యానంలో నా గెడ్డం మీద గాట్లు పెట్టేయగలవు, జాగ్రత్త!" అన్నాడు.

"సైన్యంలో సైనికులకి, అధికారులకి ఆరేళ్ళు క్షవరం చేశాను. తిరుపతి కొండమీద పదేళ్ళు పనిచేశాను. కళ్ళకు గంతలు కట్టుకుని పదిమందికి ఒక్క గంటలో క్షవరం చేసి 'లిమ్కా' అతిరథుల పుస్తకాల్లో నమోదుకాబడ్డాను! నేను చెవి ఎటు ఒగ్గినా మీ గెడ్డం తెగదుకాని, మాట్లాడే ప్రయత్నంలో మీరు నోరు కదిపితే దవడల మీద గాట్లు పడడం ఖాయం!" అన్నాడు పోతురాజు నవ్వుతూ, మందలిస్తూ.

పోతురాజు వీళ్ళనిద్దర్నీ ఉద్దేశిస్తూ అన్నాడు.

"బ్రహ్మచారులకి యిళ్ళు దొరకడం కష్టం. అయితే ప్రతి సమస్యకి పరిష్కార మనేది ఉంటుంది. సరైన ప్రయత్నాలు చేస్తే గది దొరక్కపోదు."

"ప్రయత్నాలు చెప్పులరిగేటట్టు చేస్తున్నాం!" అన్నారిద్దరూ.

"ఉడిపి ఫలహారశాలల్లో మాంసా హారం దొరకదు. రాజకీయాల్లో నీతి నియమాలు కనిపించవు. బట్టల దుకా ణంలో సూదులమ్మరు. ఏది ఎక్కడ దొరుకుతుందో ఆరాతీస్తే, దొరకనిదేమీ ఉండదు!" అన్నాడు పోతురాజు.

"సరే, నీ వేదాంతం బావుందికాని బుర్ర తినకుండా మాకు గది దొరికే మార్గం చెప్పు," అన్నాడు కిషన్.

"బ్రహ్మచారులకు కొంపలద్దెకు యివ్వని వాళ్ళెలా ఉంటారో, పెళ్ళయిన వాళ్ళకి యిళ్ళు ఇవ్వని వాళ్లు కూడా ఉంటారు!"

"అది నియమ విరుద్ధం కాదా?" రామ్ ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

## శ్రీ దూర్వాసుల దక్షిణామూర్తి, శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ (ఉరఫ్) రాయుడమ్మ స్మారక నవలా పురస్కారం!



**మా** పితామహులు, శ్రీ దూర్వాసుల దక్షిణామూర్తిగారు. విజయనగరంలో 1887వ సంవత్సరంలో శ్రీ సూర్యనారాయణ సోమయాజులు, శ్రీమతి సూర్యకాంతమ్మగార్లకు జన్మించి, నాలుగవ ఏటనే తండ్రిని కోల్పోయి, తల్లిగారి పెంపకములో పెరిగి, చదవడానికి తగినంత ధనము లేకపోయినా, చదవాలనే ఆసక్తితో, అప్పుచేసి, మద్రాసు లా కాలేజీలో బి.ఎల్. చేసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయిన ఘనత వారిది. ప్రాక్టీసులో స్థిరపడిన తరువాత నెమ్మదిగా ఒకటొకటిగా చేసిన అప్పులన్నీ తీర్చుకొని, జీవితంలో స్థిరపడ్డ గొప్ప వ్యక్తి.

వారు సంగీత, సాహిత్య ప్రియులు. స్వయముగా గానసభలలో వీణ వాయించేవారు. 1926లో విజయ త్యాగరాజ సంగీత సభ స్థాపించారు. దానికి వారు వ్యవస్థాపక అధ్యక్షులు కూడా. వారి ఆధ్వర్యంలో టౌన్‌హాలులో జరిగిన సంగీత సభలు, వాటిలో పాల్గొన్న నాటి గాయకుల ప్రతిభాపాటవాల్ని గురించి ఆ తరానికి చెందిన విశాఖ వాసులు ఇప్పటికీ కథలుగా చెప్పడం నాకు తెలుసు. విద్యావ్యాప్తికై చేసిన కృషిలో భాగంగా 1928లో విజయనగరం జిల్లా, రంగారాయపురం గ్రామంలో ఒక ఎకరం భూమిలో పాఠశాల కట్టించి, ఉపాధ్యాయుని నియమించి, చుట్టుపక్కల పది, పదిహేను గ్రామాల విద్యార్థులకి సాయపడిన విద్యాదాత ఆయన. వారు స్థాపించిన విజయ త్యాగరాజ సంగీత సభ, వారు ప్రారంభించిన పాఠశాల నేటికీ చక్కగా నడుస్తూండడం వారి కర్తవ్య దీక్షకి నిదర్శనం. విజయనగరం, జైపూర్, మాడుగుల, కశింకోట, పర్లాకిమిడి వంటి ఎన్నో సంస్థానాలకి స్టాండింగ్ కౌన్సిల్‌గా ఉండి గొప్ప ప్రఖ్యాతి గాంచి, సహస్ర చంద్ర దర్శనం చేసి, 1970లో స్వర్గస్థులయ్యారు.

సహధర్మచారిణి అనే పదానికి ప్రత్యక్ష నిదర్శనం మా మామ్మగారు, శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ ఉరఫ్ రాయుడమ్మగారు. జీవితాంతం భర్తకి కంటికి రెప్పలా మెలగిన ధన్యజీవి. పాఠశాలకి వెళ్ళకపోయినా, ఇంట్లోనే విద్యాభ్యాసం చేసి, హిందూ, మెయిల్ వంటి ఆంగ్ల వార్తాపత్రికలు చదివి, వాటిలో విషయాన్ని చక్కగా డిస్కస్ చేసేవారు. దానానికి, ధార్మికతకి, పరోపకార పరాయణత్వానికి, ఆధ్యాత్మిక చింతనకి నిలువెత్తు నిదర్శనం వారు. కుడిచేత్తో చేసిన దానం ఎడమ చేతికి తెలియకూడదని ఎన్ని గుప్తదానాలు చేశారో కేవలం ఆవిడకి మాత్రమే తెలిసిన నిజం. ఆవిడ చేత్తో చేయించి ఉపనయనాలు, వివాహాలు, బాలసారెలు లెక్కకందనివి. భోజన, వసతి సదుపాయాలతో సహా, ఎంతోమంది విద్యార్థులకి చదువు చెప్పించి, పెళ్ళిళ్ళు చేసి పంపిన మహనీయురాలు. దాదాపుగా 100 సంవత్సరాల క్రితమే స్వామి దయానంద సరస్వతి శిష్యురాలిగా ఆర్యసమాజ సిద్ధాంతాలకి అనుగుణంగా, విగ్రహారాధనకి విముఖత చూపి, నిత్యాగ్నిహోత్రం చేస్తూ, సదా ఉపనిషత్తులు వల్లించుకుంటూ, కాలం గడిపిన ధన్యజీవి. సంపూర్ణ జీవితాన్ని అనుభవించి, 75వ ఏట ఉదయాన్నే స్నానం చేసి, అగ్నిహోత్రం చేస్తూ కన్నుమూసిన పుణ్యజీవి.

విశాఖనగరంలో పెద్దాసుపత్రిగా వ్యవహరింపబడే కె.జి. హెచ్. తప్ప పరిసర ప్రాంతాలలో ఎక్కడా వైద్యసదుపాయం లేని ఆ రోజులలో వైద్యావసరాలకై వచ్చినవారందరికీ మా ఇల్లే విడిది. హోటల్స్, లాడ్జింగ్ హౌస్‌లు లేని ఆనాటి విశాఖనగరం నేటి ప్రజలకు వింతగా అనిపించినా, అది నిజం. విజయనగరం, అనకాపల్లి, చోడవరం, ఎస్.కోట, నర్సీపట్నం తదితర ప్రాంతాల నుండి వచ్చే ఎంతోమందికి భోజన, వసతి సదుపాయాలు కల్పించి, వారి బాగోగులు చూసి పంపేవారు మా పితామహులు. నిత్యం పదిమందికి తక్కువ లేకుండా అతిథులు మా నట్టింట్లో భోజనం చేయడం ఆనాటి ఆనవాయితీ. నిత్యాన్నదానం అప్పట్లో మా ఇంట్లో ఒక వ్రతం.

మేము ఈ రోజున సమాజంలో గౌరవంగా బ్రతుకుతున్నామంటే అది కేవలం వారి ఆశీర్వాద బలమే అని త్రికరణ శుద్ధిగా నమ్ముతూ, వారి స్మృత్యర్థం ఈ చిన్న ప్రయత్నం.

**– దూర్వాసుల దక్షిణామూర్తి**

*(అడ్వొకేట్, విశాఖపట్టణం)*




"నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో పెళ్ల యిన వాళ్ళకి యిళ్ళివ్వరు. బ్రహ్మ చారులైతే నీటి వాడకం తక్కువగా ఉంటుంది కాబట్టి యివ్వడానికి సిద్ధపడ తారు."

"ఈ ఆలోచన మాకు తట్టనేలేదు! అటువంటివి నీ ఎరుకలో ఏమైనా ఉంటే చెప్పు," అన్నాడు రామ్.

"నిరభ్యంతరంగా! ఓ మూడు చిరు నామాలు చెబ్తాను. నూట యాభై యివ్వండి. ఒక్క చిరునామా చెప్పమన్నా చెబ్తాను. కాని అరవై రూపాయలు. ఒక్కొక్క దానికీ అరవై యిచ్చుకుంటూ పోతారో, మూడింటికీ కలిపి నూట యాభై యిచ్చుకుంటారో మీ ఇష్టం!" అన్నాడు పోతురాజు.

"అంటే దళారీ వ్యాపారంలో కూడా రాయితీలుంటాయన్నమాట?" కిషన్ విస్తుపోతూ అడిగాడు.

"అయ్యా, ఈ దేశమంతా రాయితీ ల్లోనే జరిగిపోతోంది. మూడు కొంటే ఒకటి ఉచితం. నా సంగతే తీసుకోండి. క్షవరానికి పదిహేను. గెడ్డం గీయించు కోవడానికి అయిదు. రెండూ చేయించు కుంటే పద్దెనిమిది. అంటే రెండు రూపా యిలు రాయితీ!"

"నువ్వన్నట్టుగా ఉడిపి ఫలహార శాలలో మాంసాహారం లభించక పోయినా, క్షౌరశాలల్లో అద్దెకొంపల వివరాలు దొరకడం ఊహించలేని విషయం!" అన్నాడు రామ్.

"సమాచార విప్లవమంటే యిదేనండి! దాన్ని అందరూ సొమ్ము చేసుకుంటు న్నాట్లుగా, నేనూ పై సంపాదన కోసం చేస్తున్నాను. ఓ పక్కన నిరుద్యోగులు గెడ్డాలూ, మీసాలూ పెంచేసుకుంటు న్నారు. మరోపక్కన చాలామంది ఆధునికత పేరు మీద ఆడవాళ్ళలా జుట్టు పెంచేసుకుంటున్నారు. ఈ రెండో తరహా మనుషులు ఆడంగులు కత్తెర వేసే సింగార దుకాణాలకి పోతారుకాని, మాలాంటి వాళ్ళ వైపు చూడరు. వీటన్నిటి కారణంగా సనాతన క్షవర శాస్త్రానికి గడ్డు రోజులొచ్చేశాయి! సంసా రం లాగించాలంటే అదనపు వ్యాపారం చెయ్యక తప్పట్లేదు."

రామ్‌కి పోతురాజు మాటల్లో నిజం లేకపోలేదనిపించింది. అయినా ఓ చిన్న సందేహం రావడంతో ప్రశ్నించాడు.

"నీ దగ్గర చిరునామా తీసుకుని తీరా వెళ్ళిన తర్వాత 'బ్రహ్మచారులకివ్వం' అని వాళ్ళంటే? లేదా వేరే ఎవరో అద్దెకు కుదిరిపోయి ఉంటే?"

"ఆ మేరకు పూచీ నాది! అలా తిరక్కొట్టిన పక్షంలో మరో చిరునామా చెబ్తాకాని డబ్బు మట్టుకు వాపసు చెయ్యను. అయితే యిల్లు మీకు నచ్చకపోయినా, వాళ్ళు అడిగే అద్దెలూ, చెప్పే నిబంధనలూ మీకు అంగీకారం కాకపోయినా బాధ్యత నాది కాదు. మీ వాలకాలు వాళ్ళకి నచ్చకపోయినా చెయ్యకల్గిందేమీ లేదు. కాని, ఈ విష యంలో మట్టుకు ఓ సంగతి ఘంటా పథంగా చెప్పగలను. ఈ మాజీ సైనిక క్షురకుడు పోతురాజు పంపిన మనుషుల్ని ఎవరూ యింతవరకూ తిరస్కరించలేదు. నేను పంపడమే వాళ్లకో పెద్ద హామీ!"

గెడ్డం గీయించుకుంటున్న వ్యక్తి కుర్చీలోంచి లేచి, డబ్బులిచ్చి బయటకు వెళ్ళిన తర్వాత – రామ్, కిషన్ లిద్దరూ ఓ అయిదు నిమిషాలు మాట్లాడుకుని, చెరో డెబ్భై అయిదు, అంటే మొత్తం నూట యాభై రూపాయిలిచ్చి మూడు చిరునామాలు తీసుకున్నారు. తర్వాత యిద్దరూ క్షవరాలు చేయించుకుని చెరో పదిహేనూ యిచ్చారు.

యిద్దరూ వెళ్ళబోతుండగా పోతురాజు "ఒక్కమాట!" అన్నాడు.

యిద్దరూ ఆగారు.

"ఈ చిరునామాలు మీతో నమ్మకంగా చెప్పాను. వీటిని మీ అంతట మీరుగా మరెవరికీ చెప్పొద్దు. ప్రతీ యింట్లోనూ వాకబు చేసి యిళ్ళు వెతుక్కొనే వారి దృష్టిలో ఈ యిళ్ళు పడితే నేను చెయ్య గల్గిందేమీ లేదు. ఏదో పిల్లలుగలవాణ్ణి, నా పొట్టమీద దెబ్బతీయకండి!"

రామ్, కిషన్ లిద్దరూ మూడిళ్ళూ చూశారు. అందరూ నీళ్ళ వాడకం విష యంలో చాలా నిక్కచ్చిగా మాట్లాడారు. ఆదివారం బట్టలు ఉతుక్కోవడానికి అదనంగా మరో ఆరు బాల్చీల నీళ్ళివ్వ డానికి అందరూ అంగీకరించారు.

"ఎంత బ్రహ్మచారులమైనా తల్లి

(మిగతా భాగం పత్రికలో చదవండి)

అనగనగా
ఒక మంచి కథ...




మల్లాది రామకృష్ణ శాస్త్రి

౧



ఆ అమ్మాయిని భర్త వదిలి వేశాడని ఊళ్లో అందరూ చెప్పుకుంటున్నారు.

చదువుకున్నదీ, చక్కంది, అయిన యింట పుట్టిన పిల్లా, ఒకరిచేత వేలు పంపించుకోకుండా, అదుపు, ఆజ్ఞలో ఉండి అన్నాళ్లూ నుంచి కాపురం చేస్తున్న భార్యను, అమాంతం, అతను, ఎందుకు వదిలి పెట్టేశాడో?

ఎందుకో — అదే ఎవరికీ తెలియ లేదు.

ఇరుగు పొరుగు వాళ్లెవరైనా, ఆ అమ్మాయి తండ్రిని, 'ఏమిటండీ, బాబుగారూ! సంగతి? అందరూ ఎవరికి తోచినట్లు వాళ్లు చెప్పుకుంటున్నారు. నిజం మట్టుకు —' యింకా మాటపూర్తిగా అడగక ముందే, ఆయన కళ్లనీళ్ల పర్యంతమూ అయి 'పోయినా! మా యింటి గొడవ తలపెట్టుకోకండి. మా ప్రారబ్ధము మాది.' అని తల వంచుకునేవాడు. ఇక ఆయనను కదిలిస్తే బాగుండదని, 'ఉత్తమ బ్రాహ్మణుడు ఎంత క్షోభపడుతున్నాడో పాపం!', అనుకుంటూ, ఎవరి దోవను వాళ్లు వెళ్లిపోయేవారు, అక్కడ చేరిన వాళ్లంతా, వచ్చినప్పుడు ఎంత తెలుసో, వెళ్లేటప్పుడూ ఆస్థితిలోనే ఉండేవాళ్లు.

పోనీ, ఆడవాళ్ల దగ్గర మాట దాగదు కదా, ఆమె అయినా — అంటే ఆ అమ్మాయి తల్లి — ఏమన్నా బయట పెడుతుందేమో నంటే ఎక్కడా లేని ధీరత్వంతో, నోరు విప్పితే, ఎక్కడ ముత్యాలు రాలిపోతాయో అన్నట్టు ఉండేది.

ఇక మిగిలింది ఆ అమ్మాయి.

'ఏమే కామునూ! ఏమిటే యీ చిన్నతనం చేష్టలు! ఏటేటి కాయేడు వచ్చినకొద్దీ మరీ మతిపోతూ ఉందా, ఏమిటి? అందరిచేత అవుననిపించుకుంటున్న దానవు. యిప్పుడీ కర్మమేమిటే! — ఏమాటా చెప్పకుండా అల్లా బెల్లం కొట్టిన రాయిలాగా, ఊం ఆం అనకుండా ఉంటే ఎట్లాగే! —'

అని మనసుపట్టలేక, ఏ ముసలమ్మయినా నిర్బంధపెట్టి అడిగినా, కాము కళ్లనీళ్లు పెట్టుకుని, అంతలో నవ్వు తెచ్చుకుని 'ఎందుకులే యిప్పుడు ఆ సొదంతా?' అంటూ లోపలికి పాకిపోయేది.

ఉమాపతి — కామమ్మ భర్త — అసలే ఎవరికీ కనబడటం మానేశాడు.

ఎవరిదో తప్పు ఎల్లా తెలుస్తుంది?

౨

పెళ్లి అయిన ఏడాదికే కామమ్మ కాపురానికి వెళ్లింది. అప్పటికి పదునాలుగేండ్లన్నా నిండలేదు. అర్థం, శుభం, తెలియని అయామకే, సహధర్మచారిణి అన్నమాట సార్థకం చేయాలని, ఉమాపతితో చెన్నపట్నం పంపించేశారు వాళ్లవాళ్లు.

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# ప్రత్యేక రచన



('సుజాత' – మాసపత్రిక : మే 1928 : సౌజన్యంతో)

## సంతాపము

యడ్లపాటి వేంకట సుబ్బారావు, బి. ఏ.

హృదయ సంతాప మింతేని పదిల పడదు
మఱచి పోవుద మన్నను మఱవు రాదు
భృంగ రాజము! నీ కెట్టి మృత్యు వకట
సంభవించెను! నాదు దౌష్ట్యంబు కతన.

సీ. బాల భాస్కర కర లీలల విరిసిన
మకరంద మధుర కోరకము లందు
స్వేచ్ఛా విహార విశేష సమార్జిత
రస భావ కలన నిర్గమన వగుచు
తన్మయ మధుర గీతారావ సంభృత
ఝుంకార నినద విస్పష్ట వచను
బహు విధోదంచిత భ్రమణ లీలా గతి
సమ్మోద కారణ సహిత వగుచు

తే. గీ. అస్మదీయ గృహాంగణ మందు లలిత
గీతి జరియించు నిన్ను, నా చేత నున్న
ఉత్తరీయంపు కొంగున నుసురు పాయ
గొట్టి నట్టి మహా పాతకుండ నేను.

